క్లుప్తంగా

శివాలయంలో పూజలు



పూజలో పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్, తదితరులు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతిపూజ, పుణ్యాహవచనం, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర నామార్చన, మహాలింగార్చన, పుష్పార్చన చేశారు. అనంతరం గోపూజ నిర్వహించారు.

శివుడిని దర్శించుకున్న సివిల్ జడ్జి

మేళ్లచెరువు శివాలయంలో స్వామివారిని సోమవారం హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ కుటుంబ సమేతంగా దర్శించున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి ఆశీర్వచనాలు అందించి స్వామివారి శేషవస్త్రంతో వారిని సత్కరించారు. కార్యక్రమాల్లో ఈఓ శంభిరెడ్డి, అర్చకులు విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ, చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రం– 5ను సోమవారం ఐసీడీఎస్ సీడీపీఓ ఆర్.వెంకటలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీల పనితీరును గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులను అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహారంతో పాటు గుడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ పుష్ప, బాలింతలు, గర్భిణులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

మేళ్లచెరువు : చింతలపాలెం మండలంలోని నక్కగూడెం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణానికి సోమవారం స్థానిక నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్ సహకారంతో మంజూరైన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.20 లక్షలతో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలకల శ్రీనివాసరెడ్డి, తోట అంజయ్య, శంకరాచారి, సైదులు, రామారావు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.


యూరియా కొరత లేకుండా చూడాలి

హుజూర్‌నగర్ : రైతులకు యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పి.హుస్సేన్ అన్నారు. సోమవారం పట్టణంలోని అమరవీరుల స్మారక భవనంలో సీపీఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. నాయకులు ఎ.సైదులు, టి.వెంకటచంద్ర, పి.వెంకట రెడ్డి, ఎస్.వెంకటయ్య, ఎం.నరసింహాచారి, ఎన్.వెంకటేశ్వర్లు, వి.వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

డీజేలకు అనుమతి లేదు

నేరేడుచర్ల : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలను అతిక్రమిస్తే డీజేల యజమానులపై కఠిన చర్యలు తప్పవని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్ హెచ్చరించారు. సోమవారం స్థానికంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం డీజేలను నిషేధించినట్లు తెలిపారు. ఈమేరకు ఇప్పటికే డీజే యజమానులకు అవగాహన కల్పించామన్నారు. కొందరు డీజేల యజమానులు గణేష్ ఉత్సవాల నిర్వాహకులు వద్ద అడ్వాన్స్ తీసుకున్నట్లు తమదృష్టికి వచ్చిందని, డీజేలు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

శిథిలావస్థలో ఆస్పత్రి



పెచ్చులూడుతున్న ఆస్పత్రి పైకప్పు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఏరియా హాస్పిటల్ భవనం శిథిలావస్థకు చేరి పైఅంతస్తులో గల కారిడార్ పైకప్పు పెచ్చులూడుతోంది. దీంతో హాస్పిటల్‌కు వచ్చే రోగులు, వారి బంధువులు భయాందోళనకు గురవుతున్నారు. పైకప్పు ఊడి పడే ప్రాంతంలో అధికారులు ఆంగ్లంలో రాసి హెచ్చరిక బోర్డు మాత్రం పెట్టారు. కానీ ప్రమాదం పొంచి ఉంది. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి భవనానికి మరమ్మతులు చేపట్టాలని రోగులు కోరుతున్నారు.

రోడ్లపై పశువులతో పరేషాన్

- రోడ్లపై పశువుల సంచారం
- రాకపోలకు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- రాత్రివేళ ప్రమాదాలు



కోదాడలో ప్రధాన రహదారిపై సంచరిస్తున్న పశువులు

కోదాడ : పట్టణ వాసుల ట్రాఫిక్ కష్టాలకు పశువుల బెడద తోడైంది. ప్రధాన రహదారిపై ఉదయం నుంచి రాత్రి వరకు పదుల సంఖ్యలో పశువులు సంచరిస్తున్నాయి. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. రాత్రి సమయాల్లో రోడ్లపై పశువులను గమనించక పలువురు ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయమై మున్సిపాలిటీ, ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు కరువయ్యారని పలువురు పట్టణవాసులు ఆరోపిస్తున్నారు.

అసలు యజమానులెవరో..

పట్టణంలో ముఖ్యంగా మున్సిపల్ కార్యాలయం సమీపంలో, కూరగాయల మార్కెట్ వద్ద పశువులు రోడ్డుపైనే తిష్ట వేస్తున్నాయి. కూరగాయల దుకాణాల్లో పాడైపోయిన కూరగాయలను వాటిని వేస్తుండడంతో ప్రతిరోజు అక్కడకు వస్తున్నట్లు వ్యాపారులు అంటున్నారు. అంతేకాకుండా రోడ్డు మీద పశువులు పొట్లాటకు దిగుతుండడంతో వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. వీటి అసలు యజమానులు ఎవరో తెలియడం లేదని, వారు ఇలా రోడ్డుమీద ఎందుకు వదిలేస్తున్నారో అర్థం కావడం లేదని మున్సిపల్ అధికారులు అంటున్నారు. వీటి యజమానులు వీటిని తమ ఇళ్లవద్ద ఉంచుకోవాలని లేని పక్షంలో ఇతర ప్రాంతాలకు తరలిస్తామని హెచ్చరిస్తున్నా పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వీటి యజమానులను గుర్తించి వారికి అప్పజెప్పాలని, లేదా గ్రామీణ ప్రాంతాలకు తరలించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

ప్రమాదాలకు గురవుతున్న మూగజీవాలు

రోడ్డు మీద పశువులు సేద తీరుతుండడంతో కొందరు భారీ వాహనాల డ్రైవర్లు గమనించకుండా వీటికి ఢీ కొడుతుండడంతో మూగ జీవాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. కాళ్ల మీద నుంచి వాహనాలు వెళ్తుండడంతో గాయాల పాలై ఇబ్బందులు పడుతున్నాయి. అయినా వాటి యజమానులు పట్టించుకోవడం లేదు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే పద్మావతి



మోతె: బోనంతో ఆలయానికి వెళ్తున్న ఎమ్మెల్యే పద్మావతి



కోదాడ : లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ : రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. మొత్తం 146 మంది లబ్ధిదారులకు కోటి 46 లక్షల 16 వేల విలువైన చెక్కులను ఆమె అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు వంగవేటి రామారావు, నాయకులు కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, గంధం పాండు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన ఎమ్మెల్యే పద్మావతి

మోతె : మండలంలోని సిరికొండ గ్రామంలో సోమవారం ముత్యాలమ్మ బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి పాల్గొని బోనమెత్తుకొని వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నామవరం గ్రామంలో వాటర్ ప్లాంట్‌ను పరిశీలించి, ప్రజలందరికీ తాగు నీరు అందుతుందా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పుల్లారావు, నాయకులు ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సతీష్‌బాబు, కృష్ణారెడ్డి, కార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా కాంగ్రెస్

అనంతగిరి : కార్యకర్తల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. మండలంలోని పాలారంతండా, ఖానాపురం గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను సోమవారం ఆమె పరామర్శించారు. పాలారంతండాలో భూక్యా బాజు, ఖానాపురంలో జొన్నలగడ్డ నాగేశ్వరరావు, బండ్ల నాగేశ్వరరావు చిత్రపటాలకు పులమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె వెంట పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, బాణోతు బాబునాయక్, గుర్రం వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ చందూరి వెంటేశ్వరరావు, కొండపల్లి వాసు, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, కృష్ణనాయక్, హట్యానాయక్, వీరన్న, బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత జీవనమే పర్యావరణ హితం

నడిగూడెం : ప్లాస్టిక్ రహిత జీవనమే పర్యావరణ హితమని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. సోమవారం మండలంలోని కరివిరాలలో మోడల్ స్కూల్ విద్యార్థులు బంక మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలతో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించడం అభినందనీయం

కోదాడరూరల్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడా పోటీల్లో బాలికల విభాగంలో ద్వితీయం స్థానం సాధించిన కొమరబండ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులను సోమవారం ఆమె అభినందించి మాట్లాడారు. గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఉదుం అంజమ్మ కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. మాజీ సర్పంచ్ సంపెట రవిగౌడ్, హెచ్‌ఎం గోవిందయ్య, పీఈటీ కొండలు, మట్టయ్య, పాపారావు, పరశురాం, ప్రశాంత్, నాగుల్ ఉన్నారు.

ఎమ్మెల్యే పద్మావతి పరామర్శ

నడిగూడెం : మండలంలోని కరివిరాల చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రణబోతు వెంకటరెడ్డి (70) ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందారు. రత్నవరం గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ మొలుగూరి నర్సింహారావు (38) ఈనెల 23న విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. సోమవారం ఎమ్మెల్యే పద్మావతి.. మృతుల కుటుంబాలను పరామర్శించారు. నర్సింహారావు కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆమె వెంట కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, తదితరులు ఉన్నారు.



నడిగూడెం : మట్టి వినాయకులు తయారుచేసిన కరివిరాల మోడల్ స్కూల్ విద్యార్థులతో ఎమ్మెల్యే



అనంతగిరి : భూక్యా బాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

మునగాల : రైతులకు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి బుంగా రాజు తెలిపారు. సోమవారం మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ మహిళ, సన్న, చిన్న కారు రైతులకు 50 శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. మండలానికి 182 చేతి పంపులు, 27 తైవాన్ స్ప్రేయర్లు, 8 రోటవేటర్లు, విత్తనాలు, ఎరువులు వేసే సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ 2, కల్టివేటర్లు, వీల్స్, డిస్క్ హెరోలు 12, ట్రాక్టర్‌తో గట్లు, కాలువలు చేసే బండ్ ఫార్మర్ ఒకటి, పవర్ వీడర్ ఒకటి, బ్రష్ కట్టర్లు రెండు, పవర్ టిల్లర్లు రెండు, మొక్కజొన్న విత్తనాలు వలిచే మిషన్ ఒకటి, వరిగడ్డి కట్టే యంత్రాలు రెండు మంజూరైనట్లు తెలిపారు. కావాల్సిన రైతులు సెప్టెంబర్ ఆరవ తేదీలోగా మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రైతులు దరఖాస్తు చేసుకోవాలి

చిలుకూరు : ప్రభుత్వం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను మంజూరు చేసినట్లు మండల వ్యవసాయాధికారి శ్రీధర్ తెలిపారు. సోమవారం ఆయన వ్యవసాయ శాఖ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటోవేటర్లు, పట్లర్లు, విత్తన గొర్రు, ఆఫ్ వీల్స్, కల్టివేటర్స్ తదితర వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై ఇవ్వనున్నట్లు తెలిపారు. కావాల్సిన రైతులు ఈ నెల 28వ తేదీ నుంచి వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

నడిగూడెం : వ్యవసాయ పరికరాల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాయపు దేవప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వ్యవసాయ పనిముట్లను 40 నుంచి 50 శాతం రాయితీపై ఇవ్వనున్నట్లు తెలిపారు. ఐదు ఎకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం రాయితీ, ఐదు ఎకరాలకు పైన ఉన్న రైతులకు 40 శాతం రాయితీపై పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. బ్యాటరీ లేదా చేతి పంపులు 182, తైవాన్ స్ప్రేయర్లు 27, రోటోవేటర్లు 8, విత్తనాలు, ఎరువులు వేసే సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ 2, కల్టివేటర్లు, వీల్స్, డిస్క్ హేరోలు 12, ట్రాక్టర్‌తో బండ్లు వేసే పరికరం 1, పవర్ వీడర్ 1, బ్రష్ కట్టర్లు 2, పవర్ టిల్లర్ 1, మొక్కజొన్న విత్తనాలు వేరు చేసే మిషన్ 1, వరి గడ్డి కట్టే యంత్రాలు 3 మంజూరైనట్లు ఆయన తెలిపారు. కావాల్సిన రైతులు వచ్చే నెల 6 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నానో యూరియా వినియోగించాలి



రైతులకు నానో యూరియాపై అవగాహన కల్పిస్తున్న ఏఓ శ్రీనివాస్

మఠంపల్లి : యూరియా అందుబాటులో లేకుంటే రైతులు నానో యూరియాను పొలాలకు వినియోగించాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ గోదాములో యూరియా బస్తాల నిలవలను ఆయన పరిశీలించారు. రైతులకు నానో యూరియాపై అవగాహన కల్పించి మాట్లాడారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ బానోతు బాబునాయక్, ఏఈఓలు సునీత, త్రివేణి, సిబ్బంది పాల్గొన్నారు.

29,30 తేదీల్లో మండల స్థాయి క్రీడలు

మునగాల : మండలంలోని కలకోవలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్)టోర్నమెంట్, ఎంపికలు ఈనెల 29, 30వ తేదీల్లో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు అండర్– 14, 17 విభాగాల్లో క్రీడలు ఉంటాయని, 29న బాలికలకు, 30న బాలురకు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలలో మండల స్థాయిలో ఎంపిక చేయనున్నట్లు వివరించారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు తమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధృవీకరించిన బోనఫైడ్ సర్టిఫికెట్‌తో హాజరు కావాలని సూచించారు.

సులభతర బోధనకు టీఎల్‌ఎం దోహదం



నేరేడుచర్ల : టీఎల్‌ఎం మేళాలో ఎగ్జిబిట్ల ప్రదర్శనను తిలకిస్తున్న తహసీల్దార్, ఎంఈఓ

నేరేడుచర్ల : సులభతర బోధనకు టీఎల్‌ఎం ఎంతో దోహదపడుతుందని తహసీల్దార్ సురగి సైదులు, మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి అన్నారు. సోమవారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎల్‌ఎం మేళాను వారు ప్రారంభించి మాట్లాడారు. కాగా, ఈ మేళాలో దిర్శించర్ల, కందుల వారిగూడెం, చింతబండ, పులగంబండ తండా, బూర్గులతండా, పెంచికల్‌దిన్న, సోమారం, నేరేడుచర్ల పాఠశాలలు బోధన ఉపకరణాలను ప్రదర్శించాయి. ఉత్తమ మెటీరియల్ ప్రదర్శించిన వారికి లయన్స్ క్లబ్ సహకారంతో జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఎల్.శ్రీనివాస్‌రావు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంలు శ్రీనివాస్‌రెడ్డి, సీనయ్య, సత్యనారాయణ, అక్కయ్యబాబు, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, ప్రసాద్, అనసూర్య, జమిల, మజీదాబేగం, అనసూర్య, అలివేలు తదితరులు ఉన్నారు.

టీఎల్‌ఎంతో మెరుగైన విద్యాబోధన

అనంతగిరి : టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్‌తో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించవచ్చని అనంతగిరి ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టీఎల్‌ఎం మేళాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా 26 పాఠశాలల నుంచి 96 ఎగ్జిబిట్లు వచ్చినట్లు తెలిపారు. అందులో పది ఎగ్జిబిట్లను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో శాంతినగర్ కాంప్లెక్స్ హెచ్‌ఎం పురుషోత్తం, త్రిపురవరం కాంప్లెక్స్ హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య, రీసోర్స్ పర్సన్లు శేఖర్, నాగేందర్‌రెడ్డి, శ్రీనివాసరావు, మీరావలి, రమేష్, ఏడుకొండలు, రంగయ్య, సతీష్, సీఆర్‌పీలు వెంకటరమణ, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం అందించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

గరిడేపల్లి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట పొలాల్లో ఇసుక మేటలు వేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు కోరారు. ఈమేరకు సోమవారం గరిడేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో అధికారికి బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, పెండింగ్ భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. గ్రామాల్లో పాలకులు లేక అభివృద్ధి ఆగిపోయిందని, తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు జనిగల శ్రీనివాస్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు నర్సింగ్ నాగసైదులు, మేకపోతుల వీరప్రసాద్, కాంపాటి రాజు, తాళ్ల నరేష్, మోర్చా నాయకులు రాజునాయక్, బాటసారి, లక్ష్మయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచమ్మ మృతి బాధాకరం

గరిడేపల్లి : మండలంలోని వెలిదండ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కేశబోయిన పెద్ద నరసయ్య సతీమణి ఎలమంచమ్మ (95) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని సీపీఎం నాయకులు సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ములకలపల్లి రాములు మాట్లాడుతూ.. ఎలమంచమ్మ మృతి బాధాకరమన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, షేక్ సైదా, వట్టెపు సైదులు, ముత్యాలు, యానాల సోమయ్య, భిక్షమయ్య, సైదులు, భిక్షమయ్య, లక్ష్మయ్య, రామారావు, విద్యాసాగర్, శంబయ్య, వెంకన్న, గురుమూర్తి, రత్నరాజు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.


క్రీడా దుస్తులు పంపిణీ



విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేస్తున్న హెచ్‌ఎం, పీఈటీ

చిలుకూరు : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామానికి చెందిన కేఎస్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కదిర బ్రహ్మారెడ్డి 10 జతల క్రీడా దుస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీవైఎల్‌ఎన్ స్వామి, రామం జలాదేవి, చందా రాములు, వెంకట్‌రెడ్డి, పరిమళమ్మ, అరుంధతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ పండుగ



ఆలయానికి ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్తులు

హుజూర్‌నగర్ : మండలంలోని బూరుగడ్డ గ్రామంలో కనకదుర్గ, ముత్యాలమ్మ, బొడ్రాయి పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. మహిళలు గ్రామదేవతలకు చీర, సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, మహిళలు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధిపై అవగాహన

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమం సోమవారం 85వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా 12వ వార్డులో డెంగ్యూ వ్యాధితో పాటు తడి, పొడి చెత్త వేరు చేయూ విధానంపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రగతి స్కూల్ ఏరియాలో రోడ్ల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. మున్సిపల్ ఆర్‌ఓ శ్రీనివాస్‌రావు, సిబ్బంది ఉన్నారు.

రేషన్ డీలర్లకు పెండింగ్ కమీషన్ చెల్లించాలి



కోదాడరూరల్ : ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న రేషన్ డీలర్ల సంఘం నాయకులు



హుజూర్‌నగర్: ఆర్డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం ఇస్తున్న రేషన్ డీలర్లు

కోదాడరూరల్ : గత ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న రేషన్ డీలర్ల కమీషన్‌ను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రేషన్ డీలర్ల సంఘ జిల్లా కార్యదర్శి తీగల అశోక్‌కుమార్, కోదాడ అధ్యక్షుడు రాజేందర్ కోరారు. ఈమేరకు సోమవారం కోదాడలో ఆర్డీఓకు రేషన్ డీలర్ల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డీలర్లకు కమీషన్ రాకపోవడంతో కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సెంటర్ల అద్దెలు, కరెంటు బిల్లులు చెల్లించడం కష్టంగా మారిందన్నారు. ప్రభుత్వం కమీషన్‌ను చెల్లించడంతో పాటు పెంచాలన్నారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో కాంపాటి వీరబాబు, గొల్లపూడి శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, సాగర్ల శివరావు, ఏడుకొండలు, పూర్ణచందర్‌రావు, పాశం రమణ, సరస్వతి, ప్రసాద్, ఆంజనేయులు, అంతయ్య, కోటయ్య తదితరులు ఉన్నారు.

కమీషన్ విడుదల చేయాలని వినతి

హుజూర్‌నగర్ : రేషన్ డీలర్లకు రావాల్సిన కమీషన్ విడుదల చేయాలని కోరుతూ మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం హుజూర్‌నగర్‌లో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ నాగార్జునరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సువార్త, లింగయ్య, నాగేశ్వరరావు, ధనమూర్తి, సతీష్, కాశయ్య పాల్గొన్నారు.

చిలుకూరులో..

చిలుకూరు : రేషన్ డీలర్ల కమీషన్‌ను తక్షణమే విడుదల చేయాలని రేషన్ డీలర్ల సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షుడు సాగర్ల శివరాం కోరారు. ఈమేరకు సోమవారం చిలుకూరు మండల రేషన్ డీలర్లతో కలిసి తహసీల్దార్ ధృవకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఐదు నెలలుగా ప్రభుత్వం రేషన్ డీలర్లకు కమీషన్ విడుదల చేయడం లేదని తెలిపారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు సుజాత పూర్ణచందర్‌రావు, డీలర్లు రాణి నాగేశ్వరరావు, ధనమూర్తి, గుగులోతు నాగేశ్వరరావు, నాగారపు వెంకయ్య, కస్తూరి చెన్నయ్య, విజయకుమారి, త్రివేణి, మురళి, ఆనందరావు, స్వరూప పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు చెల్లించాల్సిన పెండింగ్ కమీషన్‌ను విడుదల చేయాలని కోరుతూ సోమవారం రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో నేరేడుచర్ల తహసీల్దార్ సురగి సైదులుకు వినతిపత్రం అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లకు ఇచ్చే కమీషన్‌ను వేర్వేరుగా కాకుండా పాత పద్ధతిలో ఒకేసారి డీలర్ల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు కరణం పాండయ్య, డీలర్లు చింతమల్ల సైదులు, నరేష్, సత్యనారాయణ, భాస్కర్, పాతుగంటి రవి, శ్రీకాంత్, ముదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, శ్రీనివాస్, ఎల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, స్వప్న, నరేష్ తదితరులు ఉన్నారు.

మునగాలలో..

మునగాల : మండలంలో 29 మంది రేషన్‌డీలర్లకు గత ఐదు నెలలుగా కమీషన్ అందడం లేదని, తక్షణమే ఇప్పించాలని సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ సరితకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేషన్‌డీలర్ల అసోసియేషన్ మండల అధ్యక్షురాలు పి.రమాదేవి, కార్యదర్శి మిట్టగణుపుల సైదులు, జిల్లా కార్యదర్శి గొల్లపూడి శ్రీనివాస్, రేషన్‌డీలర్లు పాల్గొన్నారు.

మేళ్లచెరువులో..

మేళ్లచెరువు : రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం రేషన్ డీలర్ల సంఘం నాయకులు మేళ్లచెరువు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ జానకిరామిరెడ్డికి వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కమీషన్‌ను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు పెండ్లి లచ్చయ్య, శ్రీను, మామిడి సరస్వతి, వెంకటరెడ్డి, యల్లయ్య, కొండలు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

మోతెలో..

మోతె : ఆరు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న రేషన్ డీలర్ల కమీషన్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రేషన్ డీలర్ల సంఘం మోతె మండల అధ్యక్షుడు కొరిపెల్లి విక్రమ్ కోరారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ పుష్పకు రేషన్ డీలర్లు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు గాంధీ, మహేందర్, గోపయ్య, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : రేషన్ డీలర్ల రావాల్సి పెండింగ్ కమీషన్ విడుదల చేయాలని సోమవారం తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ బూసిరెడ్డి రామకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు వరికల రమేష్, కార్యదర్శి లక్ష్మీనారాయణ, కిన్నెర ఉపేందర్, చేకూరు కృష్ణ, మేరె ధనయ్య, బుస్సా మహేష్, కొమ్ము కిరణ్, కాంపాటి కోటయ్య, జయమ్మ, ఉపేందర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిలుకూరు : మండలంలోని బేతవోలు సబ్‌స్టేషన్ పరిధిలోని గల బేతవోలు ఫీడర్‌లో 11 కేవీ లైన్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రామిశెట్టి శ్రీనివాస్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సైబర్ నేరాల నివారణ, షీటీంపై అవగాహన

మఠంపల్లి : మండల కేంద్రంలోని మాంట్‌ఫోర్డు స్కూల్‌లో సోమవారం విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, షీటీంపై పోలీసులు కళాజాత బృందంతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్‌నేరాలకు గురికావద్దన్నారు. సైబర్ మోసాలపై టోల్ ఫ్రీ నంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని ఆకతాయిల వేధింపులపై 100 నంబర్‌కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బ్రదర్ వినోద్ రెడ్డి, పోలీసులు సునీల్, లింగరాజు, రవి, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్యాగ్రహ దీక్షకు తరలిన బీసీ విద్యార్థి సంఘం నాయకులు

మునగాల : స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సత్యాగ్రహ దీక్షలో పాల్గొనేందుకు మునగాల మండలం నుంచి పలువురు బీసీ విద్యార్థి సంఘం నాయకులు తరలివెళ్లారు. బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు వేట శివాజీ, మండల నాయకులు బత్తుల కిరణ్, గంటపంగు బుచ్చయ్య, సతీష్, నవీన్, పరుశరామ్, నాగరాజు, మహేష్ ఉన్నారు.

నేడు రైతులకు వీడియో కాన్ఫరెన్స్

మునగాల : మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఉదయం పది గంటలకు 'సూక్ష్మ పోషక లోపాలు, యాజమాన్యం'అనే అంశంపై రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు వ్యవసాయాధికారి రాజు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

మహాసభ కరపత్రం విడుదల

హుజూర్‌నగర్ : ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు కోరారు. సెప్టెంబర్ 1న జరిగే జిల్లా మహాసభల కరపత్రాన్ని సోమవారం పట్టణంలోని కార్మికుల అడ్డా వద్ద విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రాజు అంజయ్య, శాంతయ్య, నాగులు కరుణాకర్, నరసింహారావు, సైదులు కార్మికులు పాల్గొన్నారు.